**గౌరవనీయమైన న్యాయమూర్తి డాక్టర్ బి. శివ శంకర రావు**

**ఎం.ఏ.సి.ఎం.ఏ.నెం.454/2005**

**తీర్పు:**

మోటారు ప్రమాదాల దావా ట్రిబ్యునల్-కమ్-8 వ అదనపు జిల్లా జడ్జి, గుంటూరు (సంక్షిప్తంగా, "ట్రిబ్యునల్") యొక్క ఆర్డర్/అవార్డుతో బాధపడుతూ,తేదీ.14-10-2004 లో ఎం.వి.ఓ.పి.నెం.421/2005 లో, రూ. 52,500/- (రూపాయలు యాభై రెండు వేల ఐదు వందల మాత్రమే) పరిహారాన్ని రూ. 1,00,000/- (రూపాయలు లక్ష *మాత్రమే)పరిహార పెంపును కోరుతూ ,మోటారు* వాహన చట్టం, 1988 లోని సెక్షన్ 166 కింద(సంక్షిప్తంగా, "చట్టం") క్లెయిమ్ పిటిషన్ లో గాయపడిన-హక్కుదారు ఈ విజ్ఞప్తిని దాఖలు చేసెను.

అప్పీలుదారుని గౌరవ న్యాయవాది శ్రీ ఎ. రాజేంద్ర బాబు, అలకించినాము.ఒకటవ ప్రతివాది వ్యతిరేకముగా తేదీ.02-01-2012 నాటి ఊతర్వు ద్వారా ఈ అప్పీలు కొట్టివేయబడినది మరియు 2 వ ప్రతివాది ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి నోటీసు అందచేయబడినప్పటికి,హాజరు కాలేదు ప్రాతినిధ్యము లేదు .2 వ ప్రతివాది యొక్క గైహాజరును వినినట్లుగానే కేసు విశిష్టతపై పరిష్కరించుటకు స్వీకరించి రికార్డులను పరిశీలించినారు.అప్పీలు లో సౌలభ్యం కోసం పార్టీలను ట్రిబ్యునల్ ముందు చూపించిన క్రమములోనే ఇక ముందు కూడా సూచించబడుదురు.

3. ట్రిబ్యునల్ అవార్డు చట్టమునకు, సాక్ష్యము యొక్క బలిమి మరియు కేసు యొక్క సంభావ్యతలకు విరుద్ధమనియు పరిహారము పరిమాణము ఇచ్చుటలో పొరపాటు నిర్ణయమునకు వచ్చుటలో తప్పు చేసినదనియు, గాయముల స్వభావము, నొప్పి మరియు దాని వలన బాధను అనుభవించుట తీసుకున్న చికిత్స మరియు దానికి గాను జరిగిన వ్యయముల కారణముగా క్లెయిము చేయబడిన మరియు ప్రార్ధించబడిన దానిని అనుమతించుటకు బదులుగా చాలా స్వల్ప పరిహారము ఇవ్వబడినదనియు అందులన కోరినట్లు పెంచుట ద్వారా, పూర్తి పరిహారమును ప్రధానము చేయుచూ, అప్పీలును అనుకూలముగా పరిష్కరించవలెనని, అప్పీలులోని, క్లుప్తముగా వ్యాజ్య ఆధారముపై ,ప్రతివాదన.

*4. అప్పీలులో ప్రస్తుతము పరిశీలనకు వచ్చు ముఖ్యాంశములు:*

*1. ట్రిబ్యునలు ప్రధానము చేసిన పరిహారము న్యాయమైనదేనా మరియు అప్పీలులో, సవాలు చేయబడిన తీర్పు విచారణలో ఈ కోర్టు కలుగచేసుకొనవచ్చునా, అలా ఐతే న్యాయమైన పరిహారము కొరకు, ఎంత పరిహారము పెంపుతో మరియు ఎంత శాతం వడ్డితో ?*

*2. ఏ విధమైన ఫలితముగా ?*

**<u>ముఖ్యాంశము-1 :-</u>**

5. ట్రిబ్యునల్ ముందు నిరూపించబడిన వాస్తవములు మరియు ఈ అప్పీలులో వివాదములో లేనివి, ఏమనగా మరియు తేది.01-01-1995నాడు మొదటి ప్రతివాదికి చెందిన నేర వాహనము (లారీ నెం. ఎపి.13టి 1467) యొక్క డ్రైవరు నిర్లక్ష్యమైన, మరియు తొందరపాటుగా నడుపుట వలన, తూర్పు గోదావరి జిల్లా, కడియం పోలీసు స్టేషన్ పరిధిలో బూరిలంక గ్రామం వద్ద ఆగి ఉన్న లారీని గుద్దుట వలన, పేర్కొనబడిన లారీ క్లీనర్,ముప్పల వాసుదేవ @ వాసు, వయసు 26 సం.లు, 30వ వీధి నివాసి, గుంటూరు జిల్లాలోని నల్ల చెరువు గ్రామస్తుడు,కాబిన్ నుండి క్రిందికి పడిపోయి, కుడి తొడ ఎముక విరిగి గాయపడి, తలమీద (ఇ.ఎక్స్.ఎ-4 మెడికల్ సర్టిఫికేట్ మరియు ఇ.ఎక్స్.ఎ-5 ఒ.పి. రసీదుల ప్రకారముగా) కనుబొమ్మలు పైభాగాన, ఎడమ వైపు నుదిటి తలపై చీరుకోపోయిన ¼"X¼"X½" గాయములు, ఇట్టి సంఘటన, ఐ.పి.సి.విభాగము 338 క్రింద నేర సంఖ్య. 1/1995 తొలి సమాచార నివేదిక ఇ.ఎక్స్.ఎ-1 ప్రస్తావనతో, క్లెయిముదారు పి.డబ్ల్యుయు.1 యొక్క మరియు, మెడికల్ సర్టిఫికేట్లు మరియు ఒ.పి. రశీదులైన ఇఎక్స్.పి.3 మరియు ఇఎక్స్.పి.5లకు సంబంధించి, పేర్కొనిన కుడి తొడ ఎముక విరిగిన, గాయము మరియు తలపై చీరుకుపోయిన గాయములపై పి.డబ్ల్యూ.2 డా.పి.నరసింహం యొక్క, సాక్ష్యములపై, పి.డబ్ల్యూ.1 30% పాక్షిక శాశ్వత వైకల్యము దృష్ట్యా, ఆయన సాలుసరి ఆదాయము రూ.15,000/- గాను రూ.46,500/-ఖర్చులకు గాను, మరియు వైద్య ఖర్చులు రూ.6000/- గాను, అన్ని కలసి, ప్రతివాదులు 1 మరియు 2లకు వ్యతిరేకముగా, సమిష్టిగా రూ.52,500/-లుగా, ట్రిబ్యునల్ ప్రధానము చేసెను.

6. ట్రిబ్యునల్ 30% బదులుగా 100% వైకల్యముగా తీసుకొని ఉండవల్సినదని, ఇచ్చిన పరిహారము న్యాయమైనది కాదని, అసమంజసమైనదని, మరియు అటువంటి స్వల్పమైన సొమ్మును ప్రధానము చేయుటలో ట్రిబ్యునల్ తప్పు చేసినదనియు, రూ.3000/- లను కనీస సంపాదనగా పరిగణించుట ద్వారా భవిష్యత్ సంపాదన పెంపుతో కల్పి సరియైన గుణకమును ఉపయోగించుట ద్వారా

పరిహారము ఇవ్వవల్సియున్నది అప్పీలులోని ఆధారములలో బలపర్చుటలో క్లెయిమ్ దారుని గౌరవ న్యాయవాది యొక్క ప్రతివాదన.

7. నిర్ణయము తీసుకొనే ముందు, కేసులోని మూల వాస్తవములలో, ఏది న్యాయమైన పరిహారము, పరిపూర్ణమైన పరిహారము సాధ్యము కాదని పేర్కొనుట సముచితము మరియు, ఛిద్రమైపోయిన మరియు విచ్ఛిన్నమైన శరీరమును గాని లేక చక్రముగా డబ్బు తిరిగి యధాస్థితికి తెచ్చుట లేక అనుభవించిన నొప్పి, ఉపశమనము గాని ఇవ్వజాలమని, లార్డ్ మోరిస్ పేర్కొనెను.పోల్చదగిన కేసులలోని అవార్డుల నుండి మరియు అనుభవము నుండి పొందిన రూఢియైన లెక్కగా, వ్యక్తిగత గాయముల కేసులలో పరిహార ప్రధానము ఉండునని లార్డ్ డెన్నింగ్, **వార్డ్ మరియు జేమ్స్1కేసులో**[1] గుర్తించెను.అందువలన, అవయమును కోల్పోయిన లేక దాని శాశ్వత అశక్తత లేక వైకల్యములు కల్గియున్న కేసులో, భాధితునకు, నిర్ధిష్ట నిశ్చయముతో, ఎటువంటి కూర్పుతో కూడినది సరిపోవునని పేర్కొనుట కష్టతరమైనది. వ్యక్తి అవయవము కోల్పోవుట లేక దాని యొక్క శాశ్వత వైకల్యమును గానీ కొలువ జాలము లేదా సొమ్ము రూపములోనికి మార్చజాలము అనునది కారణము. భాధితునకు లేక హఠాన్మరణము వలన ఆయన లేక ఆమె యొక్క చట్టబద్ధమైన వారసులకు కల్గిన కష్టమును తగ్గించుటే దీని ఉద్ధేశ్యము. ఇవ్వబడిన పరిహారము చాలినంతగా లేకపోవుట గాని అసమంజసమైనదిగా గాని అతి హెచ్చుగా గాని తక్కువగా గాని ఉండరాదు.మానవ ప్రాణమును లేక అవయము లేక బాధను గాని విలువను కొలుచుటకు ఖచ్చితమైన, ఒకే విధమైన నిబంధన ఉండదు మరియు ఖచ్చితమైన గణించుట ద్వారా, నష్టము ఊహించలేము, ప్రతి ఒక్క కేసు యొక్క వాస్తవములు మరియు పరిస్థితులపై పోందవల్సియున్న పరిహారముపై ఆధారపడి యుండును.నష్టపరిహారమును నిర్ధారించుట ఖచ్చితమైన శాస్త్రము కాదనియు మరియు అది ముఖ్యముగా అనుభవ పూర్వకమైనదని,ఛార్లీ రెడ్ హౌస్ క్రెడిట్ వి. టోలీ 2కేసులో అప్ జాన్ ఎల్.జె వ్యాఖ్యానించెను.కొంత ఊహించుట లేకుండా, నొప్పి మరియు శారీరక పరిణామములు సొమ్ము రూపములో భర్తీ చేయుట చాలా కష్టతరమైనదని, కానీ, మానవ ఇక్కట్లు లేక వ్యక్తి గత నష్టములను ద్రవ్యముతో సమానము చేయుట అనునది అసాధ్యమైనప్పటికీ, సొమ్ము నిర్ధారణ చేయుట కన్నా ఏ ఇతర పద్ధతిని ఏర్పాటు చేయలేమని పారీ మరియు క్లీవర్3 కేసులో లార్డ్ మోరిస్ గుర్తించెను.ప్రమాదముల కేసులలో, వాటి స్వభావములోనే, ఒక ట్రిబ్యునల్ గాని లేక **ఒక కోర్టు గాని, నష్టపరిహారము పరిమాణము నిర్ధారించుటలో,**[2] అవి కొంత ఊహించుట, కొంత ఊహాధారిత పరిగణన,

[1] 1965(1) A11. E.R-563
[2] 1963(2) All.E.R-432

జరిగిన వైకల్యము యొక్క స్వభావముతో, కూడి కొంత వరకు సానుభూతి కలిగియుండునని, సర్వోన్నత న్యాయస్థానము,ఆర్.డి. హట్టంగడి మరియు పెస్ట్ **కంట్రోల్ (ఇండియా)**[3] ప్రవేట్ లిమిటెడ్ 4 లోని పేరా 12 నందు అభిప్రాయ పడెను. కానీ పైన చెప్పబడిన అన్ని ముఖ్యాంశముల లక్ష్యము యొక్క ప్రమాణముతో దర్శించవలెను.అందువలన, మరణము సంభవించినచో, అందరు క్లెయిమ్ దారుల యొక్క జీవనాధారము మరియు సంపద, పోషణ, మార్గదర్శకత, ప్రేమ మరియు అనురాగము, ప్రత్యేకముగాచిన్న పిల్లలు, భార్య, సహ చర్యము కోల్పోవుట రవాణాలో మరియు అంత్యక్రియల వ్యయములు మొదలగునవి మరియు గాయపడిన సందర్భములో, గాయముల స్వభావము, **నొప్పి మరియు బాధ అనుభవించుట, సంపాదన కోల్పోవుట, మరియు**[4] ప్రత్యేకముగా ఏవిధమైన వైకల్యము మరియు తగిలిన గాయముల వలన జరుగబోవు వ్యయము మరియు తీసుకొనవల్సిన వైద్య స్వభావము వంటి వాహన ప్రమాద కేసులలో కూడా పరిస్థితుల మొత్తమును పరిశీలించుట ద్వారా, అంచనా వేయవల్సియుండును. మరణము సంభవించిన అన్ని కేసులలో కూడా, పరిహారము విషయములో కూడా ఆలోచన చేయవల్సి యుండును.

8. పై చెప్పబడిన న్యాయ సంబంధిత స్థితి నుండి, వాస్తవ మూలమునకు వచ్చినట్లయితే, పి.డబ్ల్యు–1కు జరిగిన విరిగిన గాయములను పరిగణించుచూ, కలిగిన శాశ్వత వైకల్యము వలన క్రింది భాగ అవయవము కుంచించుకొనుట విరిగిన ఎముకలు కలియకపోవుట వలన, కుడి తుంటిలో పరిమితమైన కదలికలను ట్రిబ్యునల్ గుర్తించినది, కాని అది 30%గా నిర్ధేశించలేదు, పి.డబ్ల్యు–2 సాక్ష్యము నుండి కూడా, మరియు లారీ క్లీనరుగా క్లెయిమ్ దారుడు యొక్క వృత్తి గురించి, 20%ము శాశ్వత వైకల్యము నిర్ధారించుటకు గణించవల్సియుండును, గణాంకము మరియు గుణకములు సరిగా తీసుకొనబడలేదను వరకు, అప్పీలు క్లెయిమ్ పరిమితము చేయవచ్చును.రాజేష్ మరియు రణబీర్ సింగ్5లో పేరా 11లో సూచించబడిన సరళా వర్మా మరియు ఢిల్లీ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ 6లో అత్యున్నత న్యాయస్థానము యొక్క నూతన వ్యక్తీకరణలో నిర్ధేశించిన 18 ను గుణకముగా స్వీకరించుచూ క్లెయిమ్ దారుని యొక్క నెలసరి ఆదాయము, న్యాయముగా తేది.01-01-1995 నుండి రూపాయలు.1800/- లుగా ఈ కోర్టు నిర్ణయించినది. [56]

---

[3] 1969(1)A11.E.R -555
[4] 1995 ACJ 366(SC)-CA Nos.1799 &1800 of 1989 with SLP(Civil) 4586 of 1989
[5] 2013 ACJ 1403=(4)ALT-35(SC)
[6] 2009 ACJ 1298.

9. పైవాటిని బట్టి, క్లెయిమ్ దారుడు అనుభవించినది శాశ్వత వైకల్య మైనప్పటికీ, సాక్ష్యము 30% వైకల్యముగా కానప్పటికీ, దానిని 20% వైకల్యము శాశ్వత స్వభావమైనదిగా తీసుకొనవచ్చును, 23సం. వయసు నుండి, అన్వయించదగిన గుణకము 18, 1995లో ప్రమాదము జరిగిన నాటి క్షతగాత్రుని నెలసరి ఆదాయము రూ.1800, మరియు 20% అక్కడి నుండి రూ.360/– నెలసరి X 12 = రూ.4,320/– నెలసరి X 18 = రూ. 77,760/– దామాషా పెంపుదల, భవిష్యత్ సంపాదనలోని దామాషా పెంపుదలను 30%, రూ. 23,328/– = రూ. 1,01,088/– వైద్య ఖర్చులు మరియు వైద్యము కొరకు రూ.6000/–, నొప్పి మరియు అనుభవించిన బాధ, వైద్యము జరుగుతున్నప్పుడు కోల్పోయిన సంపాదన, సహాయకుడు ఖర్చులు మరియు ఆసుపత్రి ప్రయాణ ఖర్చులుగా రూ.3912/– = 1,11,000/– దావా క్లెయిమ్ రూ.1,00,000/–కు పరిమితము చేయబడినది.ట్రిబ్యునల్ ఇచ్చిన 9% వడ్డీ కూడా వివాదములో లేదు,టిఎన్. ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ మరియు రాజ ప్రియ7,సరళ వర్మ మరియు ఢిల్లీ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్8స్థిరపడిన న్యాయ ప్రతిపాదనను బట్టి మరియు రాజేష్ మరియు రణబీర్ సింగ్9కేసులలో అత్యున్నత న్యాయస్థానము యొక్కనూతన వ్యక్తీకరణ నుండి, ట్రిబ్యునల్ ఇచ్చియున్న సంవత్సరిక 9% వడ్డీ రేటు నుండి సవరించుట మరియు తగ్గించుట ద్వారా, 7½% సంవత్సరమునకు వడ్డీ ఇవ్వబడినది.ఈ ప్రకారముగా నిర్ణయమునకు వచ్చిన అంశము–1 కి సమాధానము ఇవ్వబడినది. [789]

**అంశము–2:–**

10. ట్రిబ్యునల్ పరిహారముగా ఇచ్చిన రూ.52,500/– లు మొత్తమును రూ.1,00,000/–గా (లక్షరూపాయలు మాత్రము), పెంచుట ద్వారా, క్లెయిమ్ తేది నుండి, చెల్లింపు ఇచ్చు వరకు/డిపాజిట్, నోటీసుతో కలిపి సంవత్సరమునకు 7½% సంవత్సరమునకు చెల్లించునట్లుగా సవరించుచూ, మరియు ఫలితముగా పాక్షికముగా అప్పీలు అనుకూలముగా పరిష్కరించ బడినది. పరిహారము చెల్లించవల్సియున్న ప్రతివాది నెం.2 ను, ప్రతివాది నెం.1 నష్టపరిహారము చెల్లించువాని ద్వారా, నెలలోగా పేర్కొనబడిన మొత్తమును, పిటిషను తేది నుండి, వడ్డీతోపాటు చెల్లించుటకు ఆదేశించబడినారు, చెల్లించని ఎడల, క్లెయిమ్ దారుడు అమలు పర్చి మరియు పొందవచ్చును.అటువంటి

---

[7] (2005) 6 SCC 236
[8] 2009 ACJ 1298
[9] 2013(4)ALT 35(SC)

డిపాజిట్టు లేక అమలు మరియు పొందిన పిదప, దానిని క్లెయిమ్ దారుడు తీసుకొనుటకు అనుమతింపబడినారు.ఈ అప్పీలులో ఖర్చుల కొరకు ఎటువంటి ఉత్తర్వు లేదు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

డా. బి. శివ శంకర రావు, న్యాయమూర్తి.

తేదీ: 31.10.2013

**గమనిక: ఎల్ఆర్ కాపీని గుర్తించాలి.**